*Pls use news Item*

*అడవులు, అటవీ సంపద రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి*

*కలప నరికివేత, స్మగ్లింగ్, జంతువుల వేట, ఆక్రమణలపై ఉక్కుపాదం*

*వన్యప్రాణుల వేట బాధాకరం, తక్షణ నివారణ చర్యలు*

*అటవీ సంపద దోపిడీలో ఎంతవారున్నా వదిలిపెట్టేది లేదు*

*అటవీ శాఖలో ఉద్యోగ సంఘాల నేతలతో పీసీసీఎఫ్ పీ.కే.ఝా*

అడవులు, అటవీ సంపదను కాపాడాలని, వాటి దోపిడీదారులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించవచ్చని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు ఇచ్చిన అదేశాల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఇవాళ అటవీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘాలతో సమావేశమయ్యారు. స్టేట్ ఫారెస్ట్ సర్వీస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్, తెలంగాణ ఎన్జీవో సంఘాలతో పీసీసీఎఫ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఇటీవల సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశాలను ఉద్యోగ సంఘాల నేతలకు ఉన్నతాధికారులు వివరించారు.  వన్యప్రాణులు, అటవీ సంపద రక్షణకు అటవీ అధికారులు, సిబ్బంది మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణం కాపాడటం ద్వారా  రాష్ట్ర ప్రజలకు మెరుగైన జీవనం ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పానికి అటవీ శాఖ పనితీరే కొలమానం అవుతుందని పీసీసీఎఫ్ తెలిపారు. ఆయా ఉద్యోగ సంఘాలు తమ పరిధిలో ఉన్న ఉద్యోగులు, సిబ్బందిని ఈ దిశగా మరింత జాగృతం చేయాలన్నారు. సీ.ఎం ఆదేశాల తర్వాత తాజాగా జరుగుతున్న దాడుల్లో అనేక అటవీ నేరాలు వెలుగులోకి వస్తున్నాయని, కొన్ని చోట్ల సిబ్బంది ప్రమేయం కూడా ఉండటం అత్యంత బాధాకరమని పీసీసీఎఫ్ అన్నారు. అటవీ నేరాల విషయంలో అత్యంత కఠినంగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఉద్యోగులతో సహా ఎంతటి వారున్నా ఉపేక్షించేదిలేదని వెల్లడించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఎనిమిది మంది అధికారులు, సిబ్బందిని ఇటీవల సస్పెండ్ చేసిన విషయాన్ని కూడా తెలిపారు. అడవులు, వన్యప్రాణుల రక్షణకు డిపార్ట్ మెంట్ మొదటి ప్రాధాన్యత అని, ఆతర్వాత క్షీణించిన అడవుల పునరుద్దరణకు ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలన్నారు. అక్రమ కలప నరికివేత, స్మగ్లింగ్, జంతువుల వేట, అటవీ భూముల ఆక్రమణల విషయంలో అత్యంత కఠినంగా ఉండాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే, తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇటీవల రెండు పులులు చనిపోవటం, వాటి చర్మాలు స్వాధీనం చేసుకోవటంపై కూడా సమావేశంలో చర్చించారు. అన్ని అటవీ ప్రాంతాల్లో విజిలెన్స్ ను మరింత పటిష్టం చేయాలని, నిరంతర నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయటంతో పాటు, పోలీసుల సహకారం కూడా

తీసుకుని భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అటవీ ఉద్యోగ సంఘాలకు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

సమావేశంలో పీసీసీఎఫ్ తో పాటు పీసీసీఎఫ్ పృధ్వీరాజ్, రఘువీర్, అదనపు పీసీసీఎఫ్ లు మునీంద్ర, శోభ, లోకేష్ జైస్వాల్, ఆర్.ఎం.డోబ్రియల్, స్వర్గం శ్రీనివాస్, అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.